# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

బేగంపేట్ అక్టోబర్ 30: ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్‌మారేడ్‌పల్లిలలోని తన నివాసం వద్ద సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ముస్లింలు తమ సంపూర్ణ మద్ధతును ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించామని చెప్పారు.ముస్లింలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించిదని తెలిపారు. బేగంపేట్‌లో ముస్లింల ఖబరస్థాన్‌ను నిర్మించాలని ఎన్నో సంవత్సరాల నుంచి డిమాండ్ చేస్తున్నా గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం తో 2 ఎకరాల స్థలం నిర్మాణ పనుల కోసం రూ.3 కోట్లు మంజూరు చేసి కల సాకారం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సనత్‌నగర్ అల్లావుద్దీన్ కోటిలో ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న వారికి గతంలో ఉన్న ప్రభుత్వాలు పట్టాలు ఇవ్వలేదని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ఇచ్చామని వారికి యాజమాన్యపు హక్కులు కల్పించామని తెలిపారు. అదే విధంగా హైటెన్షన్ విద్యుత్ లైన్ కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఈ ప్రాంత నాయకులు గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొత్తుకున్న పట్టించుకోలేదన్నారు. తాను స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి హై టెన్షన్ విద్యుత్ లైన్‌లను తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా మసీదులు, ఖబరస్తాన్‌లు అభివృద్ధికి గతం లో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తమ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. తలసాని సాయికిరణ్‌యాదవ్, ముస్లిం, మైనార్టీ నాయకులు ఖలీల్, నోమాన్, అఖిల్, ఫహీం, రజాక్, అబ్బాస్, ఆరిఫ్, కరీం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ముస్లిం మత పెద్దలు



కార్యక్రమానికి హాజరైన నల్లగుట్ట ముస్లింలు



పాల్గొన్న సనత్‌నగర్ నియోజకవర్గం ముస్లింలు

# తలసానికి మద్దతుగా ప్రచారం..



పద్మారావునగర్‌లో బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు పవన్‌కుమార్, మహేశ్, రాజు తదితరులు



బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా మోండా డివిజన్‌లోఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకుడు తలసాని స్కైలాబ్ యాదవ్ తదితరులు

బన్సీలాల్‌పేట్ / మారేడ్‌పల్లి, అక్టోబర్ 30 : ఓటర్లను కలిసి, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను వివరించి వారి మద్దతు కోరి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గెలిపించాలని పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జీ పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. సోమవారం పద్మారావునగర్ బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయంలో జరిగిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు విజయవంతం చేసినందుకు కార్యకర్తలను అభినందించారు. ప్రచార సామగ్రి డివిజన్‌లో నాయకులకు, బూత్ ఇన్‌చార్జీలకు, కార్యకర్తలకు అందజేశామని అన్నారు. బస్తీలు, అపార్ట్‌మెంట్‌లు, కాలనీలలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలవాలని ఆయన కోరారు. పద్మారావునగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాదయాత్రను విజయవంతం చేయాలని అన్నారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, నాయకులు ఏసూరి మహేశ్వర రావు, శ్రీకాంత్‌రెడ్డి, సురేశ్, వెంకట్, లంబు శ్రీను, వినోద్, గజ్జెల శ్రీను, మల్లేశ్, శ్రీనివాస్, నాగలక్ష్మి, అనిత, లావణ్య, లక్ష్మి, సరిత, మాజిద్ శరీఫ్ శాహెద్, నరేందర్, శరీఫ్, రజనీశ్, సుధాకర్, జనార్ధన్, హరిచారి పాల్గొన్నారు.



బన్సీలాల్‌పేట్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, రజాక్, అబ్బాస్, ముక్రమ్, సల్మాన్ తదితరులు

**మోండా డివిజన్‌లో...**

సనత్‌నగర్ నియోజకవర్గం మోండా డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా స్థానిక మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకుడు స్కైలాబ్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సాంబమూర్తినగర్, ఆదయ్యనగర్, టకారబస్తీ, గ్యాస్ మండి, బండిమెట్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇంటింటి తిరుగుతూ వివరించారు. ఆకుల రూప మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోట్ల రూపాయాల నిధులతో బస్తీ, కాలనీల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూం లబ్ధిదారులందరూ తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల హరికృష్ణ, జి. నాగులు, రాములు, మహేందర్, నందు, ప్రమోద్, రాజశేఖర్‌రెడ్డి, సువర్ణ, భవాని, చిత్రలేఖ, శివ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.